నా నిర్ణయం సరైనదేనా?

బీఫార్మసీ చదివాను. దీనితో ఏ ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలుంటాయి? ప్రస్తుతం గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. నా నిర్ణయం సరైనదేనా? – ఎం. విజయ

బీఫార్మసీ చదివిన తరువాత ఎంఫార్మసీ, ఫార్మ్ డీ, ఎంఎస్సీ- ఫార్మాస్యూటికల్ సైన్స్, ఎంబీఏ- ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ- హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ లాంటి కోర్సులు చేయవచ్చు. వీటితో పాటు ఫార్మసీ మేనేజ్‌మెంట్, క్లినికల్ రిసెర్చ్, డ్రగ్ స్టోర్ మేనేజ్‌మెంట్, క్లినికల్ ట్రయల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సులు కూడా చేసే వీలుంది. ఉద్యోగావకాశాల విషయానికొస్తే- బీఫార్మసీ విద్యార్హతతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్, హాస్పిటల్ ఫార్మసిస్ట్, కమ్యూనిటీ ఫార్మసిస్ట్, క్లినికల్ రిసెర్చ్ అసోసియేట్, క్వాలిటీ కంట్రోల్ అసోసియేట్, మెడికల్ రిప్రజెంటేటివ్, ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ అసోసియేట్, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షనిస్ట్ లాంటి ఉద్యోగావకాశాలుంటాయి.

ప్రస్తుతం గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేరవుతున్నాను అన్నారు. ఈ పరీక్షలకు అన్నిరకాల డిగ్రీలు చదివినవారూ అర్హులే కాబట్టి, పోటీ ఎక్కువ. అంతేకాకుండా మీరు బీఫార్మసీలో చదివిన సిలబస్‌కూ, గ్రూప్స్ సిలబస్‌కూ సంబంధం ఉండదు. దీంతో మీరు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుంది. ఫార్మసీ ఉద్యోగాలకు ఫార్మసీ చదివినవారితోనే పోటీపడతారు కాబట్టి పోటీకి తక్కువ అవకాశం ఉంటుంది. గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యే క్రమంలో మీరు కనీసం రెండు సంవత్సరాలు ఫార్మసీ సబ్జెక్టుకు దూరం అవుతారు. ఒకవేళ మీరు గ్రూప్స్‌లో విజయం సాధించలేకపోతే తరువాత ఫార్మసీ రంగంలో ఉద్యోగం పొందడం కొంత కష్టం కావొచ్చు. గ్రూప్స్ పరీక్షలు రాయాలా, ఫార్మసీ రంగంలో ఉద్యోగం చేయాలా అనేది మీ కెరియర్ లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోండి.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

నాబార్డులో అసిస్టెంట్ మేనేజర్‌లు

ముంబయిలోని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, ప్రధాన కార్యాలయం దేశవ్యాప్తంగా నాబార్డ్ శాఖల్లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు 150

అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్-ఎ (రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీస్): 150 పోస్టులు (యూఆర్- 61, ఎస్సీ- 22, ఎస్టీ- 12, ఓబీసీ- 41, ఈడబ్ల్యూఎస్- 14)

విభాగాలు: జనరల్, కంప్యూటర్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్స్, కంపెనీ సెక్రటరీ, సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, జియో ఇన్ఫర్మేటిక్స్, ఫారెస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్, స్టాటిస్టిక్స్, మాస్ కమ్యూనికేషన్/ మీడియా స్పెషలిస్ట్.

అర్హత: పోస్టును అనుసరించి 60% మార్కులతో జనరల్ డిగ్రీ, సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఎస్సీ, బీబీఏ, బీఎంఎస్, పీజీ డిప్లొమా, ఎంబీఏ, ఐసీఏఐ, సీఏఫ్ఏ, ఏసీఎంఏ, ఎఫ్‌సీఎంఏ, ఐసీడబ్ల్యూఏ.

వయసు: 01-09-2023 నాటికి 21- 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎంపిక: ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, మెయిన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23-09-2023.

ఫేజ్–1 (ప్రిలిమినరీ)– ఆన్‌లైన్ పరీక్ష తేదీ: 16-10-2023.

వెబ్‌సైట్: https://www.nabard.org

గవర్నమెంట్ మింట్‌లో జూనియర్ టెక్నీషియన్‌లు

హైదరాబాద్‌లోని ఇండియా గవర్నమెంట్ మింట్- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 53 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు 53

● జూనియర్ టెక్నీషియన్ (ఫౌండ్రీమ్యాన్)- అస్సే అండ్ రిఫైనింగ్ కేడర్ డబ్ల్యూ-1: 05 ● జూనియర్ టెక్నీషియన్(ఎలక్ట్రోప్లేటింగ్)- అస్సే అండ్ రిఫైనింగ్ కేడర్ డబ్ల్యూ-1: 05 ● జూనియర్ టెక్నీషియన్(కెమికల్ ప్లాంట్)- అస్సే అండ్ రిఫైనింగ్ కేడర్ డబ్ల్యూ-1: 08 ● జూనియర్ టెక్నీషియన్ (డ్రై అండ్ మెడల్) డబ్ల్యూ-1: 03 ● జూనియర్ టెక్నీషియన్ (ప్రెషియస్ మెటల్) డబ్ల్యూ-1: 02 ● జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్) డబ్ల్యూ-1: 20 ● జూనియర్ టెక్నీషియన్ (ఎలక్ట్రీషియన్) డబ్ల్యూ-1: 04 ● జూనియర్ టెక్నీషియన్(వెల్డర్) డబ్ల్యూ-1: 01 ● జూ. టెక్నీషియన్(ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్) డబ్ల్యూ-1: 02 ● జూనియర్ టెక్నీషియన్(ప్లంబర్) డబ్ల్యూ-1: 01 ● జూనియర్ టెక్నీషియన్(మెషినిస్ట్) డబ్ల్యూ-1: 01 ● జూనియర్ టెక్నీషియన్(టర్నర్) డబ్ల్యూ-1: 01

అర్హత: సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.

వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.300. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.650.

ఎంపిక: ఆన్‌లైన్ పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01.10.2023.

ఆన్‌లైన్ పరీక్ష తేదీలు: అక్టోబర్/ నవంబర్ 2023.

వెబ్‌సైట్: https://igmhyderabad.spmcil.com/

సూపర్‌వైజర్‌ల నియామకం

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ టంకశాల (ఇండియా గవర్నమెంట్ మింట్)- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 11 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు 11

● సూపర్‌వైజర్ (ఓఎల్) జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ ఎ-1: 1 ● సూపర్‌వైజర్ (ఎలక్ట్రానిక్స్) ఎస్-1: 01 ● సూపర్‌వైజర్ (మెకానికల్) ఎస్-1: 02 ● సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్) ఎస్-1: 01 ● సూపర్‌వైజర్ (సివిల్) ఎస్-1: 01 ● సూపర్‌వైజర్ (మెటలర్జీ) ఎస్-1: 01 ● ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-2 బి-3: 02 ● ఎన్‌గ్రేవర్ (మెటల్ వర్క్స్) బి-3: 01 ● సెక్రటేరియల్ అసిస్టెంట్ బి-4: 01

అర్హత: పోస్టునుబట్టి డిప్లొమా, బీఈ, బీటెక్, బీఎస్సీ, డిగ్రీ, పీజీ.

వయసు: సూపర్‌వైజర్ పోస్టులకు 18- 30 ఏళ్లు. ల్యాబ్ అసిస్టెంట్, ఎన్‌గ్రేవర్, సెక్రటేరియల్ అసిస్టెంట్‌కు 18- 28 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.300. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.650.

ఎంపిక: ఆన్‌లైన్ పరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01.10.2023.

ఆన్‌లైన్ పరీక్ష తేదీలు: అక్టోబర్/ నవంబర్ 2023.

వెబ్‌సైట్: https://igmhyderabad.spmcil.com/

అప్రెంటిస్‌షిప్

ఓఎన్‌జీసీలో ..

ప్రభుత్వరంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్- దేశవ్యాప్తంగా ఓఎన్‌జీసీ సెక్టార్లలో కింది ట్రేడ్/ విభాగాల్లో 2500 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు ఏడాది శిక్షణ ఉంటుంది.

1. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ 2. డిప్లొమా అప్రెంటిస్ 3. ట్రేడ్ అప్రెంటిస్

ఖాళీలు 2500

సెక్టార్ల వారీగా ఖాళీలు:

❖ నార్తర్న్ సెక్టార్- 159 ❖ ముంబయి సెక్టార్- 436 ❖ వెస్టర్న్ సెక్టార్- 732 ❖ ఈస్టర్న్ సెక్టార్- 593 ❖ సదరన్ సెక్టార్- 378 ❖ సెంట్రల్ సెక్టార్- 202

అర్హత: పోస్టును బట్టి పదో తరగతి, పన్నెండో తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఈ, బీటెక్.

ట్రేడ్/ విభాగాలు: అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సెక్రటేరియల్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, సివిల్ ఎగ్జిక్యూటివ్, పెట్రోలియం ఎగ్జిక్యూటివ్, ఆఫీస్ అసిస్టెంట్, ఫైర్ సేఫ్టీ టెక్నీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, స్టోర్ కీపర్, మెషినిస్ట్, సర్వేయర్ తదితరాలు.

వయసు: 20-09-2023 నాటికి 18- 24 ఏళ్ల మధ్య ఉండాలి.

స్టైపెండ్: నెలకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.9,000. డిప్లొమా అప్రెంటిస్‌కు రూ.8,000. ట్రేడ్ అప్రెంటిస్‌కు రూ.7,000.

ఎంపిక: అర్హత పరీక్షలో సాధించిన మార్కులు, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా.

వర్క్ సెంటర్: దేహ్రాదూన్, మెహసానా, జోర్హాట్, నజీరా అండ్ శివసాగర్, సిల్చార్, చెన్నై, కాకినాడ, కరైకాల్, రాజమహేంద్రవరం, అగర్తల, కోల్‌కతా, దిల్లీ, జోధ్‌పుర్, గోవా, హజీరా, ముంబయి, ఉరాన్, అహ్మదాబాద్, అంకలేశ్వర్, బరోడా, బొకారో, కాంబే.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.09.2023.

వెబ్‌సైట్: https://ongcindia.com

అకడమిక్ యాంగ్జైటీ..

అదుపు ఎలా?

బాగా చదవడం మంచిదే.. కానీ అదే పనిగా తాపత్రయపడుతుంటే? మంచి మార్కులు రావాల్సిందే.. కానీ రానప్పుడు కుంగిపోతుంటే? పరీక్షలన్నా, నియామకాలన్నా.. ఏదన్నా విపరీతమైన కంగారు పుడుతుంటే? దీన్నే నిపుణులు అకడమిక్ యాంగ్జైటీ అంటున్నారు. దీన్ని అదుపులో ఉంచుకోవడం ఎలా అంటే...

ఎప్పుడూ ఏదో ఒక కంగారు.. కాలేజీలో జరిగే ప్రతి చిన్న విషయానికి ఎక్కువగా ఆలోచించడం... ప్రతి పరీక్ష లోనూ మొదటి మార్కులనే రావాలి అనుకోవడం, అలా తెచ్చుకోలేకపోతే తీవ్రంగా బాధపడటం.. ఇవన్నీ అకడమిక్ యాంగ్జైటీ లక్షణాలు. దీన్ని గుర్తించడం, బయటపడటం గురించి విద్యార్థులందరూ తెలుసుకోవాలి.

నేర్చుకునే వయసులో ఉన్న వారందరికీ.. ముఖ్యంగా కాలేజీ యువతలో అకడమిక్ యాంగ్జైటీ కనిపిస్తుంది. నిజానికి ఇటువంటి భయం, ఆందోళన తక్కువ స్థాయిలో ఉంటే అది విద్యార్థులకు మేలే చేస్తుంది, వారు మెరుగైన మార్కులు సాధించేలా దోహదపడుతుంది. దీన్నే ఫెసిలిటేటివ్ యాంగ్జైటీ అంటున్నారు. ఎటొచ్చీ మితిమీరిన పర్ఫెక్ష నిజంతోనే సమస్య వస్తుంది.

లక్షణాలేంటి..

1. **అకడమిక్ పర్ఫెక్షనిజం:** ప్రతి చిన్న పరీక్షలోనూ మంచి మార్కులే రావాలని ప్రయత్నించడం, అలా రాకపోతే బాధపడటం.. నలిగిపోవడం.
2. **నలుగురిలో కలవలేకపోవడం :** ఇలాంటి యాంగ్జైటీ ఉన్న విద్యార్థులు నలుగురినీ కలిసే ప్రతి సందర్భాన్ని తప్పించుకుంటూ ఉంటారు. గ్రూప్ ప్రాజెక్టులు, ప్రెజెంటేషన్లలో పాలుపంచుకోవడానికి ఇష్టపడరు.
3. **విపరీతమైన ఆందోళన :** వివిధ పరిస్థితులను చూసి ఎక్కువగా కంగారు పడటం.. తరగతులు, పరీక్షలు, స్నేహాలు, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్.. ఇలా ఏదైనా ఆందోళన చెందడం.
4. **శారీరకంగానూ..:** యాంగ్జైటీ లక్షణాలు శారీరకంగానూ కనిపిస్తాయి. కడుపునొప్పి, తలనొప్పి, వికారం, ఆందోళన, చెమటలు పట్టడం తరచూ జరుగుతుంటాయి.
5. **వాయిదా:** ఆందోళనను అదుపు చేయడం తెలియక పనులు వాయిదా వేస్తుంటారు.
6. **ఏకాగ్రతలేమి:** ఏ పని మీదా ఏకాగ్రత నిలబడకపోవడం.. ఫోకస్ పెట్టలేకపోవడం.
7. **ప్రతికూల ఆలోచనలు :** ఇటువంటి ఇబ్బంది ఉన్న విద్యార్థులు ప్రతికూల ఆలోచనలు కలిగి ఉంటారు. తమ సామర్థ్యాల గురించి తక్కువగా అంచనా వేసుకుంటారు.
8. **నిలకడ లేకపోవడం:** కుదురుగా కూర్చోలేకపోవడం, నిరంతరం అసహనంగా కనిపించడం, దేని మీదా నిలకడలేకపోవడం.. ఇవన్నీ యాంగ్జైటీ లక్షణాలు.

సందర్భానుసారం..

కొన్నిసార్లు అకడమిక్ యాంగ్జైటీ సందర్భానుసారం పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది. కంగారు పడటానికి కారణం (పరీక్ష, ప్రెజెంటేషన్, ప్రాజెక్టు..) దగ్గరగా వచ్చినప్పుడు ఇది మరింత ఎక్కువ కావడం.. ఒక్కసారి ఆ టాస్క్ పూర్తికాగానే తగ్గిపోవడం జరుగుతుంటుంది. మళ్లీ ఇటువంటి ముఖ్యమైన పనులకు సమయం సమీపించినప్పుడు పెరుగుతుంటుంది. ఇది ఒక నిరంతర ప్రక్రియలా జరుగుతుంది. దీనికి తగిన చర్యలు తీసుకుంటే ఈ హెచ్చు తగ్గులను అదుపులో ఉంచుతూ ప్రశాంతంగా ఉండొచ్చు.

ప్రయత్నించాలి..

విద్యార్థుల్లో చదువు పట్ల యాంగ్జైటీ పెరగడానికి అనేక కారణాలు ఉంటాయి. ఇష్టం లేని కోర్సుల్లో చేరడం, ఇష్టం ఉందని చదివే సామర్థ్యం లేకపోయినా కష్టమైన సబ్జెక్టులు ఎంచుకుని ఇబ్బంది పడటం.. లక్షల్లో ఫీజు కట్టిన తల్లిదండ్రుల నుంచి ఒత్తిడి, ఉద్యోగం దొరుకుతుందో లేదోననే కంగారు.. ఇలా విభిన్నమైన అంశాలు దీనికి కారణమవుతుంటాయి.

చదివింది అర్థం కాకపోవడం, పరీక్షల ఒత్తిడి, ఇంట్లో మద్దతు లేకపోవడం.. వీటిని ఎలా ఎదుర్కోవాలో తెలియకపోతే అది డిప్రెషన్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఇతర చెడు వ్యాపకాలవైపు మళ్లుతున్న విద్యార్థులను మనం బయట గమనించవచ్చు. సోషల్‌మీడియా, సినిమాలు, స్నేహితులు.. ఇలా తమకు తెలిసిన పద్ధతిలో దాన్ని తట్టుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కానీ ఇది సరికాదు. భవిష్యత్తు మీద భయాన్ని సరైన దిశలో ఫోకస్ చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో వారికి సహకరించాలి. సాధ్యం కాని లక్ష్యాలు పెట్టుకుని ఒత్తిడికి లోనుకాకూడదు. వీలైతే అధ్యాపకుల సాయంతో మెరుగైన ప్రదర్శన చూపేందుకు ప్రయత్నించాలి. వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదవడం ద్వారా కొంత ఉపశమనం లభిస్తుంది. మన ఒత్తిడి మంచి ఫలితాలు సాధించేలాగానే ఉండాలి తప్ప.. లక్ష్యసాధన నుంచి పక్కకు తప్పించేలా ఉండకూడదు.

– ప్రొ.బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

శారీరక లక్షణాలైతే..

అరచేతులు చెమటలు పట్టడం, వికారం, గుండెదడ, శ్వాసవేగం పెరగడం, ఇతర శారీరక లక్షణాలను అదుపులో ఉంచుకునేందుకు కొన్ని పద్ధతులు పాటించవచ్చు.

● ధ్యానం ● దీర్ఘంగా శ్వాస తీసుకునే విడిచే సాధన ● సానుకూలంగా ఆలోచించేందుకు ప్రయత్నించడం ● మంచి విషయాలే తలచుకోవడం. ప్రవర్తనపరమైన లక్షణాల అదుపునకు.. ● 'పాజిటివ్ సెల్ఫ్ టాక్' సాధన ● ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచుకోవడం ● ఒత్తిడిని అదుపు చేసే మెలకువలు నేర్చుకోవడం ● స్టడీ స్కిల్స్, టెక్నిక్స్.. (నోట్స్ రాయడం, రివైజ్ చేయడం) వంటివి సాధన చేయడం ద్వారా ప్రవర్తనపరమైన లక్షణాలను అదుపుచేయవచ్చు.

ప్రవేశాలు

ఏపీ సార్వత్రిక విద్యలో పదో తరగతి

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి పదో తరగతి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మార్కుల మెమో, పాస్ సర్టిఫికెట్లు నేరుగా వారి చిరునామాకే పంపనున్నట్లు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ తెలియజేసింది. పూర్తి వివరాలకు ప్రాంతీయ అధ్యయన కేంద్రాల్లో సంప్రదించవచ్చు.

వయసు: ఆగస్టు 31 నాటికి అభ్యర్థి 14 ఏళ్ల నిండి ఉండాలి. గరిష్ఠ పరిమితి లేదు. ఇందుకు జనన ధ్రువీకరణ పత్రం లేదా టీసీని సమర్పించాల్సి ఉంటుంది.

ఇంటర్మీడియట్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మార్కుల మెమో, పాస్ సర్టిఫికెట్లు నేరుగా వారి చిరునామాకే పంపుతారు.

గ్రూపులు: ఎంపీసీ, బైపీసీ, ఎంబైపీసీ, ఎంఈసీ, హెచ్ఈసీ, సీఈసీ.

అర్హత: పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్ మధ్యలోనే మానేసిన అభ్యర్థులూ అర్హులే.

వయసు: ఆగస్టు 31 నాటికి అభ్యర్థి 15 ఏళ్ల నిండి ఉండాలి. గరిష్ఠ పరిమితి లేదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25/09/2023.

వెబ్‌సైట్: https://apopenschool.ap.gov.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

వీడియో మేకింగ్/ ఎడిటింగ్
సంస్థ: ఎన్ఆర్‌జీఐ ఫ్లస్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 14
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8b40c7

నర్సరీ వేర్‌హౌస్ ఆపరేషన్స్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000 **దరఖాస్తు గడువు:** సెప్టెంబరు 14
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/3b3b16

అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000 **దరఖాస్తు గడువు:** సెప్టెంబరు 14
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/7678d7

ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్ రిప్రజెంటేషన్
సంస్థ: వియ్‌మేక్ స్కాలర్స్ **స్టైపెండ్:** నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 13
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/dd6dd8

నరేటివ్ క్రాఫ్టింగ్
సంస్థ: డీప్‌ధాట్ ఎడ్యుటెక్ వెంచర్స్
స్టైపెండ్: నెలకు రూ.18,000 **దరఖాస్తు గడువు:** సెప్టెంబరు 11
అర్హతలు: కంటెంట్ రైటింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/2d77eb

అనువాదంపై పట్టుందా? అయితే ఇది మీ కోసమే!

కేంద్రప్రభుత్వ విభాగాల్లో 307 కొలువులు

ప్రకటించిన మొత్తం 307 పోస్టుల్లో.. అన్‌రిజర్వ్‌డ్‌కు 157, ఈడబ్ల్యూఎస్‌కు 26, ఓబీసీకి 72, ఎస్సీకి 38, ఎస్టీకి 14 కేటాయించారు. ఎంపికైనవారిని కామర్స్ అండ్ ఇండస్ట్రీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, ఏఐఆర్ హెడ్ క్వార్టర్స్, సీఏజీ, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, కన్జ్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్, ఇండియన్ కోస్ట్ గార్డ్, మినిస్ట్రీ ఆఫ్ జల్‌శక్తి, మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ మొదలైన మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో నియమిస్తారు.



1. జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్: ఈ పోస్టులు 10 ఉన్నాయి. హిందీ లేదా ఇంగ్లిష్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేయాలి. డిగ్రీ స్థాయిలో హిందీ/ ఇంగ్లిష్ పాఠ్యాంశంగా ఉండాలి. దీంతోపాటుగా హిందీ నుంచి ఇంగ్లిష్‌లోకి అనువాదం చేయడంలో డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సు చేయాలి. లేదా కేంద్రప్రభుత్వ సంస్థలో రెండేళ్ల అనువాద అనుభవం ఉండాలి.

2. జూనియర్ ట్రాన్స్‌లేటర్: ఇవి 287 పోస్టులు. హిందీ లేదా ఇంగ్లిష్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేయాలి. హిందీ నుంచి ఇంగ్లిష్‌లోకి అనువదించడంలో డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సు చేయాలి. లేదా కేంద్రప్రభుత్వ సంస్థలో మూడేళ్ల అనువాద అనుభవం ఉండాలి.

3. సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్: 10 పోస్టులు. హిందీ లేదా ఇంగ్లిష్‌లో మాస్టర్స్ డిగ్రీ పాసవ్వాలి. డిగ్రీ స్థాయిలో హిందీ/ఇంగ్లిష్ సబ్జెక్టు పాఠ్యాంశంగా ఉండాలి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీనియర్ సెకండరీ స్థాయిలో రెండేళ్ల హిందీ బోధన అనుభవం ఉండాలి.

అన్ని పోస్టులకూ 01.08.2023 నాటికి దరఖాస్తుదారుల వయసు 30 ఏళ్లు మించకూడదు. గరిష్ఠ వయసులో.. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూడీలకు పది నుంచి పదిహేనేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు మూడేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు రూ.100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. దరఖాస్తులో సవరణలకు అవకాశం ఉంది. మొదటిసారి సవరణకు రూ.200, రెండోసారి సవరణకు రూ.500 రుసుముగా చెల్లించాలి.

రాత పరీక్షలో...

పేపర్-1, పేపర్-2 ఉంటాయి.

పేపర్–1: ఆబ్జెక్టివ్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌గా ఉంటుంది. 1) జనరల్ హిందీ 100 ప్రశ్నలకు 100 మార్కులు. 2) జనరల్ ఇంగ్లిష్ 100 ప్రశ్నలకు 100 మార్కులు. పరీక్ష వ్యవధి 2 గంటలు. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, నెగెటివ్ మార్కులు ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు తగ్గిస్తారు. పేపర్-1లో ప్రశ్నలు.. అభ్యర్థుల భాష, సాహిత్యం, సరైన పదాలను వాడటం, జాతీయాలు, సామెతలను ఉపయోగించడం, సంక్షిప్తంగా కచ్చితంగా రాయగలిగే నేర్పు మొదలైన విషయాలను పరీక్షించేలా ఉంటాయి. ప్రశ్నలు డిగ్రీ స్థాయిలో ఉంటాయి.

● ఈ పేపర్‌లో అన్‌రిజర్వ్‌డ్ అభ్యర్థులు 30 శాతం, ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 25 శాతం, ఇతర కేటగిరీలకు చెందినవారు 20 శాతం మార్కులు సాధించాలి. ఈ మార్కుల ఆధారంగా అభ్యర్థులు పేపర్-2కు ఎంపికచేస్తారు.

పేపర్–2: డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. ట్రాన్స్‌లేషన్ అండ్ ఎస్సేకు 200 మార్కులు. వ్యవధి 2 గంటలు. ఈ పేపర్‌లో రెండు ప్యాసేజ్‌లుంటాయి. ఒకదాన్ని హిందీ నుంచి ఇంగ్లిష్‌కు, ఇంకోదాన్ని ఇంగ్లిష్ నుంచి హిందీకి అనువదించాలి. వీటి ద్వారా రెండు భాషల్లోనూ అభ్యర్థులకు ఉండే అనువాద, రాత, గ్రహింపు నైపుణ్యాలను పరీక్షిస్తారు.

● పేపర్-1, పేపర్-2లో సాధించిన మార్కుల ఆధారంగా, కేటగిరీలవారీగా అభ్యర్థులను తుది ఎంపిక చేస్తారు.

● ఎంపికైన అభ్యర్థులకు రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్ ఉంటుంది.

సన్నద్ధత ఎలా?

పేపర్-1లోని ప్రశ్నలన్నీ డిగ్రీ స్థాయిలోనే ఉంటాయి కాబట్టి సబ్జెక్టులపై గట్టి పట్టు సాధించాలి. ముఖ్యంగా భాష, సాహిత్యపరమైన పరిజ్ఞానం పెంచుకుంటే ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించడం సులభం అవుతుంది.

● పేపర్-1లో మల్టిపుల్ ఛాయిస్ ప్